# సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



3


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శనివారం 04 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# సమస్యల సుడిలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు

- ఆర్థిక, ఇతర సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం
- తీరు మారకుంటే ఆందోళన తప్పదు
- ఎస్‌జిపిఏటి అధ్యక్షులు రాజేంద్రబాబు
- క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




వనం నాగయ్య, కెరటం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సమస్యల సుడిలో పడి కొట్టుమిట్టాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు తెలిపారు. ప్రభుత్వానికి పలు దఫాలుగా పెన్షనర్ల సమస్య గురించి వివరించినా ఈ ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెన్షనర్స్‌ను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్షనర్ల పట్ల వివక్ష ప్రదర్శించిందని పెన్షనర్లకు మద్దతుగా నిలుస్తుందని ఆశించిన ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే ధోరణిని అవలంభిస్తుందని ఆయన తెలిపారు. డిఏలు, పిఆర్సి విషయంలో ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించలేదన్నారు. పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం దృష్ట్యా డిఏలు, పిఆర్సి విషయంలో సత్వరం నిర్ణయం తీసుకోవాలని రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. రూ.398 వేతనంతో పనిచేసిన ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్నింటికి మించి హెల్త్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహరిస్తుందన్నారు. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించడానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఏడాది గడిచినా హామీని అమలు చేయడం లేదన్నారు. నగదు రహిత వైద్యం అమలు చేయకపోవడంతో చాలా మంది పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందుల్లో సరైన వైద్య సాయం పొందలేక ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం

## నాణ్యత, నమ్మకానికి కేరాఫ్

# నందు సీడ్స్

5






# ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్

3

# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

2



# సమస్యల సుడిలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. మెడికల్ రియంబర్స్మెంట్ కోసం పెన్షనర్లు దరఖాస్తు చేసుకుంటే ఏడాది కాలం గడిచినా బిల్లులు మంజూరు కావడం లేదని ఆయన తెలిపారు. పెన్షనర్లు కొంత మంది మెడికల్ రియంబర్స్మెంట్ రాక ముందే. మరణించిన ఘటనలు కూడా ఉండడం శోచనీయమన్నారు. తక్షణం నగదు రహిత వైద్యం డిఏ, పిఆర్సి, ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ల విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే ఆందోళన బాట పట్టక తప్పదని రాజేంద్రబాబు హెచ్చరించారు. ఇటీవల పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక మొత్తం నెలలు



గడిచినా అందడం లేదని మేము పొదుపు చేసిన నగదు, ప్రభుత్వం ఇవ్వాల్సిన నగదు మాకు ఇచ్చేందుకు జాప్యమెందుకని దీనిపై త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

**డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ :**

పెన్షనర్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ 2025 డైరీ,క్యాలెండర్లు ఆవిష్కరించారు. జిల్లా ట్రెజరీ అధికారి ఎస్వీఎస్ నర్సింహం, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 40 మంది రాష్ట్ర ప్రభుత్వ పింఛన్దారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి యాదయ్య, జిల్లా కార్యదర్శి రాయల రవికుమార్, సహ అధ్యక్షులు కె. కృష్ణమూర్తి, భాస్కరాచారి, ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, సంఘం బాధ్యులు గుర్రాల శ్రీనివాసరావు, బెల్లం రాధాకృష్ణమూర్తి, ఊడుగు వెంకటేశ్వర్లు, మేరీ ఏసుపాదం, అంజలి, లక్ష్మి సుజాత, లక్ష్మి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు ఎంపీ వద్దిరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లిలోని కేసీఆర్ గారి నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగు చ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.కేసీఆర్ గారు నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు, భగవంతున్ని ప్రార్థించారు.

## యస్ టి బాలికలు హాస్టల్ తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

శుక్రవారం మధ్యాహ్నం మధిరలోని యస్‌టి బాలికలు హాస్టల్‌ను డిఎంహెచ్ఓ కళావతి బాయ్ వైద్య అధికారులు బృందం సందర్శించి పిల్లలు కు వండు తున్న అన్నం కూరలు వసతి, స్టోర్ రూము శానిటేటేషన్, త్రాగునిరు పరిశీలన చేసి హాస్టల్ సిబ్బంది కీ పలు సూచనలు చేశారు. కొంతమంది బాలికలకు స్వయంగా కళావతి బాయ్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన రు డిఎంహెచ్ఓ సమక్షంలో పీహెచ్ సిబ్బంది బాలిక లు కు షేకిల్ సెల్ ఎనిమియా రక్త పరీక్షలు నిర్వహించినారు ఈ కార్యక్రమం లో హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఇఓ సనప గోవింద్, ఎఎన్ఎమ్ వి విజయకుమారి, జె విజయలక్ష్మి ఆశ కార్యకర్తలు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ సంతోష్ సహా ప్రముఖులకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి,ఆశన్నగారి జీవన్ రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో కలిశాక అక్కడే ఉన్న రాజ్యసభ మాజీ సభ్యులు సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి,కిషన్ రావులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

## ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో టిఎన్జీవోస్ కేంద్ర నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

శుక్రవారం హైదరాబాదులో టిఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ లను ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ యూనిట్స్, ఫోరమ్ ల నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భ ంగా టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు టిజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వం పనిచేసి సమస్యల పరిష్కారంలో జిల్లా నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టిఎన్జీవోస్ యూనియన్ ప్రభుత్వంతో సామరస్యంగా మెలుగుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు సత్యనారాయణ గౌడ్ ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, కొనిదన శ్రీనివాస్, దుర్గాప్రసాద్, బాలకృష్ణ జెడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, వల్లపు వెంకన్న , తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఎస్. లలిత కుమారి,ఏలూరి హరికృష్ణ, పెద్దినేని రాధాకృష్ణ, ఎండి.అస్లాం, ఏ.సుధాకర్ ఎన్.విజయ, టి రవీంద్రబాబు బి.నాగలక్ష్మి, వివిధ యూనిట్స్ అధ్యక్ష కార్యదర్శులు ఫోరముల నాయకులు రమణా యాదవ్ ,ఆంజనేయులు, వీరన్న, కృష్ణ , పెద్ద పుల్లయ్య ,అనంత రాములు ,విజయ్, సైదులు లింగమూర్తి,ప్రవీణ్, అవినాష్ ,రజనీకాంత్, శంకర్, రవిచంద్ర, కంచే శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, నెల్లూరు రవి, రుక్మారావు హనుమంతరావు మన్మధరావు ,ముఖిత్ ప్రవీణ్, శ్రావణి, నాగేశ్వరరావు ,రవి , సాయి, పూసపాటి శ్రీను ,రాధాకృష్ణ బసవరాజు శ్రీకాంత్ మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రతి స్త్రీ విముక్తికి విద్య కీలకం: గుండాల కృష్ణ

- **యస్.బి.ఐ.టి. లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం**




**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

సమాజంలో స్త్రీకి విముక్తి కేవలం విద్య ద్వారానే లభిస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్త్రీల అణిచివేతకు, సామాజిక మరియు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం విద్య మాత్రమే పరిష్కారం చూపిస్తుందని కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళల సదస్సులో విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేవలం మహిళలను చైతన్య పరచడమే కాక తను చదువుకోవడంతో పాటు, సొంతంగా స్కూల్ను స్థాపించి ఇతర మహిళలకు విద్యను అందుబాటులో ఉంచి ఆదర్శంగా నిలిచారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థినులతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.జె. రవీంద్రబాబు, డా.యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణపై సమీక్షించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుత, గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భద్రాద్రి జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్ &బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు. అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయంతో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటీడీఏ పీవో రాహుల్, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి

- **టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావదరవి డిమాండ్**




**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను బలోపేతం చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నర్సరీ, కేజీ క్లాసులు ప్రవేశపెటాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని టియస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ.రవి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు స్థానిక యుటీఎఫ్ భవన్ నందు జిల్లా అధ్యక్షులు షేక్. రంజాన్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడ్జెట్లో 15% నిధులు కేటాయించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగులో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని , జూలై-2023 నుండి తెలంగాణ రెండవ పిఆర్సి ని అమలు చేయాలని, నూతన ఫెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ సత్వరమే చెల్లించాలని కోరారు. నూతన పెన్షన్ విధానం అంతమయ్యే వరకు యుటిఎఫ్ పోరాడుతుందని, పాత పెన్షన్ విధానం సాధన కొరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. గురుకుల పని వేళలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి విద్యార్థులకు అనుకూలమైన సమయపట్టిక ఉండేలా ప్రభుత్వం విద్యార్థుల, తల్లిదండ్రుల ,మేధావుల అభిప్రాయాలు తీసుకొని టైం టేబుల్ ను మార్చాలని కోరారు. సమగ్రశిక్ష సిబ్బంది రెగ్యులరైజ్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని సమ్మె చేస్తున్న నేపథ్యంలో వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి. నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, వెంకన్న, రాంబాబు, ఎల్లయ్య, లివిన్, మహేష్, రాందాస్, నాగేశ్వరరావు,సుధాకర్, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

"యత్ర నార్యస్తు పూజితే రమంతే తత్రదేవతః" ఎక్కడ స్త్రీలు గౌరవింప బడతా రో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. అన్న సూక్తి కి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేపడుతున్న ఎన్నో కార్యక్రమాల్లో భాగంగా నిన్ననే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రివర్యులు అందరూ కలిసి 150 సంవత్సరాల క్రితమే మహిళాభివృద్ధికి విశేష కృషి సల్పి వారిలో విద్య బీజాన్ని నాటిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జన్మదిన మైన జనవరి 3ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించి మహిళల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని మరింత పెంచుకుంది. దీన్ని పురస్కరించుకొని అనుక్షణం ఉపాధ్యాయ శ్రేయస్సే పరమావధిగా పనిచేసే ఎస్ టీ ఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఎస్ టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దేవరకొండ సైదులు ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం మహిళ జూనియర్ కాలేజ్ నందు మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది ఈ సన్మాన ఉత్సవానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులు జిల్లా కలెక్టర్ శ్రీ ముజమ్మిల్ ఖాన్ గారు మరియు నగర మేయర్ పులికొల్లు నీరజ గారు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సోమశేఖర శర్మ గారు హాజరైనారు. ముఖ్య అతిథి అయిన జిల్లా కలెక్టర్ శ్రీ ముజమీర్ ఖాన్ గారు మాట్లాడుతూ.. శుక్రవారం నాడు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల యందు జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో తమతో పాటు సమాజ అభివృద్ధిలో పాటుపడాలన్నారు. సావిత్రిబాయి పూలే 150 ఏళ్ల క్రితమే వివక్ష ఎక్కువ ఉన్న కాలంలోనే మహిళా విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులను సహించి మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే మనందరికీ ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డి ఐ ఈ ఓ రవిబాబు,ఎస్ టి ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి మన్సూర్ , కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ, ఎమ్మెల్సీ





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు& ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మరియు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తో కలిసి నేడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని నందినగర్ లోని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## హరీష్ రావుకు ఎమ్మెల్సీ తాతా మధు శుభాకాంక్షలు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమ నాయకులు తన్నీరు హరీష్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు సూదన్.. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రివర్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తన్నీరు హరీష్ రావుని నేడు హైదరాబాదులోని వారి నివాసంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా మరియు పూల బొకేతో సత్కరించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

## నేడు ఖమ్మంకు డాక్టర్ కే ఏ పాల్

- **సర్పంచ్‌లు మేధావులతో ఆత్మీయ సమావేశం**
- **మధ్యాహ్నం 12 గంటలకు మీడియాతో ముఖాముఖి**

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**



ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఎ పాల్ నేడు 4వ తేదీ శనివారం ఖమ్మంకు రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తూ వస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్ చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను నిర్వహించారు. నేడు మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించను న్నారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు సర్పంచులు మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వివిధ వర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ విజ్ఞప్తి చేశారు. డాక్టర్ కే ఏ పాల్ రాక సందర్భంగా నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు చేశారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే: మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సమాజంలో మహిళలు విద్యావంతులైతే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని నామ పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్తగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పీడిత ప్రజలు, స్త్రీల విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతురాలు అని మాజీ ఎంపీ నామ కొనియాడారు. సావిత్రిబాయి పూలే పాత్ర భారతీయ చరిత్రలో మరపురానిదన్నారు. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపంగా సావిత్రిబాయి పూలేను అభివర్ణించారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు విద్యలో రాణించినప్పుడే సావిత్రి బాయి పూలేకు మనం ఇచ్చే ఘన నివాళి అని నామ పేర్కొన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళామణులు రాణించి నప్పుడే భారతదేశం సమగ్ర పురోగతి సాధిస్తుందని అన్నారు. సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందడుగు వేసినప్పుడే చట్టసభల్లో మహిళా ప్రతినిధులు పెరిగి, కీలక నిర్ణయాల్లో భాగస్వామ్యం సాధించగలరని అభిప్రాయపడ్డారు. సమాజంలో స్త్రీలకు గౌరవం ఇవ్వడం మన సంస్కృతి మరియు కర్తవ్యమని నామ స్పష్టం చేశారు.

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సావిత్రిబాయి పూలే చదువుల తల్లిగా, కీర్తి ప్రతిష్టలు ఆర్జించి, మహిళా అభ్యుదయానికి, ఆర్థిక స్వావలంబనకు వారి సాధికారతకు చదువు ఆవశ్యకతను గుర్తించి, అందుకు జీవితాంతం పాటుపడిన దార్శనికురాలు సావిత్రి బాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం స్థానిక వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా హాజరై ప్రసంగించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి , పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఫాతిమా షేక్, రమాబాయి, చాకలి ఐలమ్మ వంటి వీరవనితలు కూడా పూలమాలలు వేసి, నివాళులర్పించారు.



అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత ఆర్జెసి కృష్ణ, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్. స్వర్ణకుమారి, మాజీ డిఎం అండ్ హెచ్ఓ బి. వెంకటేశ్వర్లు, రిటైర్ లెక్చరర్ కృష్ణయ్య, ఐకెపి సిసి అనురాధ, గౌరవ సలహాదారులు బిపి. నాయక్‌లు మాట్లాడారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి వీర నారీమణుల ఆశయ సాధనకు కృషి చేయడం పట్ల అభినందనలు ప్రకటించారు. రిటైర్డ్ లెక్చరర్ రమేష్ బాబు ,సమితి గౌరవ సలహాదారులు బానోతు తారా దేవి, రిటైర్డ్ హెడ్మాస్టర్ పెద్దపాక నాగభూషణం,మరో గౌరవ సలహాదారుడు తెల్లకుల శ్రీనివాస్‌లు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, సమితి నాయకులు, లికార్యకర్తలు జ్యోతి, స్పందన, ప్రమీల, కవిత, భవాని, త్రివేణి, ఝాన్సీ, విజయ, వినీల ,శ్రీదేవి, నాగేంద్ర, కల్పన, సుభద్ర, జాన్ బీ, సృజన, లక్ష్మీలతో పాటు ప్రత్యేక అతిథులుగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ ప్రజాసంకల్ ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్,పగిళ్లపల్లి నాగేశ్వరరావు ,భూక్య రమేష్ , ఉప్పెర శ్రీను , లాయర్ వీరన్న, రవీందర్ నాయక్, సంజీవరా వు, రవి, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్



**రఘునాథపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్ధన్ ని ను ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు నియమించారు. శుక్రవారం బల్లేపల్లిలోని పుష్ప ఫ్యామిలీ రెస్టారెంట్లో ఖమ్మం జిల్లా రియల్ ఎస్టేట్ యూనియన్ ఆధ్వర్యంలో కాటేపల్లి జనార్ధన్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారగోని ప్రవీణ్, పగడాల రంగారావు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో ఏజెంట్లకు అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సంఘంలో రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి వరకు ప్రతి ఒక్కరికీ తమ వంతు సహాయం చేస్తామని చెప్పారు. ముందుగా తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కాటేపల్లి జనార్ధన్ ను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాటేపల్లి జనార్ధన్ మాట్లాడుతూ సంఘానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నా రు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్రఉపాధ్యక్షులు పెద్దిరాజు, కార్యదర్శులు కోట వెంకటరెడ్డి,అన్నం వీర ప్రసాద్, జిల్లా నాయకులు బుర్ర సురేష్ బాబు,ఎస్కే అన్వర్ పాషా, కే కైలాష్, పఠాన్ జానీ, జల్ది శ్యాము, పామర్తి నాగేశ్వరరావు, మదర్, ప్రసాద్ రెడ్డి, కన్నారావు, దేవుళ్ళ వెంకట్, పాశం నరేష్, నున్న కృష్ణప్రియ, వెంకటకృష్ణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రియల్‌ఎస్టేట్ రంగంలో రారాజులా వెలుగొందాలి

- **శ్రీ బాలాజీ ఎస్టేట్స్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో మంత్రి శీనన్న**
- **నూతన ఒరవడితో విజయపథంలో దూసుకెళ్లాలని హితవు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నూతన సంవత్సరంలో... సరికొత్త వరవడి తో... రియల్ ఎస్టేట్ రంగంలో రాణించి... దినదినం వ్యాపార అభివృద్ధి చెంది... మరింత మందికి ఉపాధి కల్పించి విజయ పథంలో దూసుకెళ్లాలని ప్రముఖ దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి ని ఉద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం శ్రీ బాలాజీ ఎస్టేట్స్ కన్‌స్ట్రక్షన్ సంస్థ క్యాలెండర్...





డైరీ ని ఆ సంస్థ అధినేత వత్సవాయి రవితో కలిసి ఆవిష్కరించిన అనంతరం మంత్ర పొంగులేటి శ్రీనివాస్ రెడ్డ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రియల్ ఎస్టేట్ రంగంలో ప్రత్యేకత సాధించుకున్న శ్రీ బాలాజీ ఎస్టేట్స్ సంస్థ 2025 నూతన సంవత్సరంలో సమిష్టి కృషితో మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బాలాజీ స్టేట్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో ఎందరో పేద మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి స్థలం కలను నిజం చేసిన బాలాజీ ఎస్టేట్స్ సేవా కార్యక్రమాలు సైతం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ప్రకృతి విపత్తులలో జిల్లా ప్రజలకు అండగా నిలవడం వత్సవాయి రవి దార్శనికథకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో కంపెనీ మార్కెటింగ్ సిబ్బంది, ఉద్యోగులు డైరెక్టర్ల ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల తాజా, మాజీ ఎంపీపీ గోసుమధు, మార్కెటింగ్ డైరెక్టర్లు తాజుద్దీన్, శ్రీశైలం, గాలి నారాయణ, తోట వెంకటేశ్వర్లు, జానీపాషా కళ్యాణ్ చౌదరి, వసీమ్, చారి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## రాములోరికి పట్టువస్త్రాలు సమర్పించిన శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి



**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామ చంద్ర స్వామి వారికి జరుగుతున్నఅధ్యయనోత్సవాలలో భాగంగా శుక్రవారం నృసింహ అవతారాన్ని పురస్కరించుకొని నృసింహ ఉపాసకులు శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆలయ మర్యాదలతో రామయ్యకు లాంచనాలను సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఇంచార్జ్ అనిల్,నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి సంస్థ సభ్యులు కోలాటం భజన బృందాల సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా అధ్యాపక అధ్యాపకేతర ఉద్యోగులను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి రోజుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో తేవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఆమె జీవితాన్ని విద్యార్థిని విద్యుత్ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సీనియర్ తెలుగు అధ్యాపకులు కే పిడి వరరాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రిన్సిపాల్




శ్రీమతి సిహెచ్ కృష్ణవేణిని లైబ్రరి టీచర్ వై విజయలక్ష్మి, ఫిజిక్స్ టీచర్ రమ్య, సీనియర్ అసిస్టెంట్ జె జ్యోతిలను సన్మానించుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందనిఅన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని తెలియజేశారు. బొటనీ అధ్యాపకులు పవన్ మాట్లాడుతూ విద్యార్థులు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలని సావిత్రిబాయి పూలే మహిళల్లో మార్పు కోసం పడిన కష్టాన్ని గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమమును నిర్వహించిన ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యత, నమ్మకానికి కేరాఫ్ నందు సీడ్స్








**జూలూరుపాడు, కెరటం న్యూస్ ప్రతినిధి**

రైతులకు నమ్మకమైన.. నాణ్యమైన.. విత్తనాలకు కేరాఫ్ గా డూఫ్లోరా వారి నందు సీడ్స్.... ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాలలో మంచి దిగుబడులు సాధిస్తున్నాయని ఖమ్మంలోని తెలంగాణ సీడ్స్ పెస్టిసైడ్స్ అధినేత గూడెపు నాగరాజు.. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం శ్రీ సాయి మణికంఠ ట్రేడర్స్ సంస్థ అధినేత గోపాల్ అన్నారు. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం గాంధీనగర్ గ్రామంలో భూక్య ధర్మ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో నందు సీడ్స్ మిర్చి సాగు ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ వ్యవసాయ క్షేత్ర పర్యటనకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాలోని... జూలూరుపాడు, చంద్రుగొండ, టేకులపల్లి, సుజాతనగర్, ఏన్కూరు, తల్లాడ, గుండాల, కారేపల్లి, కామేపల్లి, తదితర మండలాల నుండి వందలాది మంది రైతులు గాంధీ నగర్ లోని వ్యవసాయ క్షేత్ర పర్యటనకు తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సాయి మణికంఠ ట్రేడర్స్ సంస్థ అధినేత గోపాల్ మాట్లాడుతూ రైతులకు నమ్మకానికి చిరునామాగా నందు సీడ్స్ పనిచేస్తుందన్నారు. వందలాదిగా తరలి వచ్చిన రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అన్నదాతలకు భోజనం ఏర్పాట్లు చేశారు. ఉత్తమ రైతులను ఘనంగా సత్కరించారు.

**ప్రతికూలంలోనూ అధిక దిగుబడులు...**

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో సారవంతమైన నేలలు కలిగిన ప్రదేశాలలో ఒక్కోసారి ప్రతికూల వాతావరణంలోనూ రైతులకు నాణ్యమైన దిగుబడులు అందిస్తున్నాయని డీలర్ గోపాల్ అన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో జూలూరుపాడు ,ఏనుకూరు, తదితర ప్రాంతాల్లో నందు సీడ్స్‌కు మంచి గిరాకీ ఉందన్నారు. రైతులు అధిక మొత్తంలో మొగ్గు చూపుతూ నందు సీడ్స్‌ను ఆదరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్ర పర్యటనకు వచ్చిన రైతుల సమక్షంలో మిరప పైరును, పంటను, నాణ్యతను గురించి వివరించారు. ప్రతి ఒక్కరు నందు సీడ్స్ ను నమ్ముకుని మేలైన దిగుబడులు సాధించాలని అన్నదాతలకు సూచించారు. అన్నదాత ఇంట సిరుల పంటగా విరాజిల్లుతున్న బ్రాండెడ్ విత్తనాలన్నీ తమ దుకాణంలో అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు.

## నరసింహావతారంలో స్వామివారు భక్తులకు దర్శనం



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల ఆలయంలో సీతారామ చంద్రస్వామి నరసింహావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం శ్రీమతి బంగారు లక్ష్మీ, హైద్రాబాద్ వారిచే మారుతి చిటికెలు హారికథా కాలక్షేపం నిర్వహించారు. అనంతరం స్వామివారికి శ్రీమతి సంపూర్ణ కోలాట బృందం, శ్రీ నృసింహ సేవా వాహిని నిర్వాహకులు శ్రీ డా. కృష్ణ చైతన్య, అహోబిల మఠం, భద్రాచలం వారి తరపున ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడిన కోలాటం భజనలు మధ్య వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యములతో స్వామివార్లను ఘనంగా తిరువీధి సేవ నిర్వహించారు స్థానికులు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఈకార్యక్రమాలలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు నరసింహాచార్యులు, నలదీగల నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, భారద్వాజచార్యులు, శివ, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రాంతి కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు!




**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలని, సామాజిక విప్లవకారిణి అని, భారతీయ సంఘసంస్కర్త అని, రచయిత్రి, కుల మతాలకు వ్యతిరేకంగా నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన వీరవనిత అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని, నిమ్న వర్గాల ప్రజల ఆశాజ్యోతి అని పేర్కొన్నారు. కుల వ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశులు, మహిళలు, సకలజనులు హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతని విశ్వసించారు. అసత్యపు అగ్రవర్ణ దురంకారపు నిచ్చెనమెట్ల, కుల వ్యవస్థ నిర్మాణమైన సమాజంలో, సత్యాన్ని సోధించడానికి 1873లో తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి (సత్యసోదక్) సమాజ్ ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాల కొరకు నిరంతరం శ్రమించారని వివరించారు. ప్రతి విద్యార్థి ప్రస్తుత సమాజంలో జరిగే సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా, ఆధునిక సమాజాన్ని నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినులే అధ్యాపకులుగా విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తి పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు పాటల పోటీ, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, యన్.ఏస్.ఏస్. పీ.ఓ లింగారావు, చైతన్య, ధనమ్మ,లత, మరియు ఈరోజు అధ్యాపకులుగా వ్యవహరించిన అనూష, సానియా, తిరుపతమ్మ, గౌతమి,పావని, మరియు అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దాతలచే స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



**దుమ్ముగూడెం కెరటం న్యూస్:**దుమ్ముగూడెం మండల పరిధి శ్రీనగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక మండల పరిషత్ పాఠశాలకి చెందిన44 మంది విద్యార్థిని, విద్యార్థులకు దాతలు భద్రాచలం ఇందిరా మార్కెట్‌కి చెందిన ఆశాపుర ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్స్ వారు ఉచితంగా స్కూల్ బ్యాగులు అందజేశారు. దాతలు అందించిన ఈ స్కూల్ బ్యాగ్స్ ని శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన చదువుని అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి మంచి మార్గాలు ఏర్పడతాయని అన్నారు. దాతల రూపంలో విద్యార్థులకు అనేక రకాల సహాయ సహకారాలు కూడా అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు భద్రాచలం ఆశాపుర ఫ్యాన్సీ& జనరల్ స్టోర్స్ వారికి ప్రత్యేక ధన్య వాదములు తెలియజేశారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమని, అశ్వని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగరం దాసా ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా ధనుర్వాస వ్రతాలు

**దుమ్ముగూడెం కెరటం న్యూస్:** దుమ్ముగూడెం మండలకేంద్రం లక్ష్మీనగరంలో శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస వ్రతాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వ్రతాలలో భాగంగా శుక్రవారం 19వ పాశరం చానా విశేషమైనటు వంటి పాశరం గోపికలందరూ కలిసి శ్రీకృష్ణ స్వామి వారిని మంగళ నిరాజనులతో మేలుకొలపటం ( దీపోత్సవం) జరిపారు. ఈ దీపోత్సవం దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ గోదా రంగనాయక స్వామి వారి సన్నిధిలో అత్యంత వైభవ్వేతంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించి తరించి స్వామి వారి కృప అనుగ్రహానికి పాత్రులైయ్యారు తీర్థప్రసాదాల స్వీకరించారు.

## డైట్ కాలేజ్‌లో ఘనంగా ఉమెన్ టీచర్స్ డే



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సందర్భంగా ఖమ్మం డైట్ కాలేజ్ నందు డైట్ కాలేజీలో పనిచేస్తున్న మహిళ లెక్చరర్ శ్రీమతి బి పద్మ గారిని డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ సామినేని సత్యనారాయణ, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది సత్యనారాయణ గారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు సత్యశోధకు సమాజాన్ని నిర్మించి మహిళలకు విద్యను అందరు అందించాలని మహిళలు చదువుకున్నప్పుడే సమాజం ముందుంటుందని అన్నారు సావిత్రిబాయి పూలే గారు అంటరానితనం అస్పృశ్యత బాల్య వివాహాల వ్యతిరేక ఉద్యమం నిర్మించి దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుగాంచిందని కొనియాడారు మహిళ ఉపాధ్యాయులు సమాజం పట్ల అవగాహన అంకితభావంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎస్. ప్రసాద్ లెక్చరర్స్ బాలమురళి,రాజు, శ్రీనివాసరావు నాన్ టీచింగ్ సిబ్బంది ఎర్రమళ్ళ. శ్రీనివాసరావు ,బీనగేష్ ,కె.వి. మాధవరావు, కే. సత్యం, అమీర్ ఖాన్, జీ. నవీన్ ,రామకృష్ణారెడ్డి, సందీప్, శాంతకుమారి, అలివేలు, ప్రభాకర్ రెడ్డి, బిక్షపతి, సత్యనారాయణ ,సిద్దయ్య, మురళి, ముత్తయ్య, రవి ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.